AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.08/2026/SP/TS** **Date: 02-05-2026**

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,
ప్రేమపూర్వక సాయిరాం.

స్వామివారి శతజయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ఆనందంగా జరుపుకొన్న మనము ఇప్పుడు మన సంస్థ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు "**Back to Basics**" సూత్రానికి అనుగుణంగా ఉండేలా నిర్వహించుకోవాలని అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమీష్ పాండ్య గారు సూచించారు. భగవానుని జన్మదిన వేడుకల సమయంలో అనేక విశేషమైన కార్యక్రమాలు నిర్వహించుకున్నాము. ఇకపై సంస్థ మూడు విభాగముల కార్యక్రమాలను యథావిధిగా, క్రమపద్ధతిలో మరింత ఉన్నతంగా నిర్వహించవలసియున్నది. ముఖ్యంగా ఈ క్రింది అంశములను పరిగణనలోనికి తీసుకొని, సంస్థ అభివృద్ధికి, స్వామి సందేశ వ్యాప్తికి ప్రాధాన్యత నివ్వవలెను.

- వేద పఠనము: వేదముల విషయంలో, వేద పారాయణానికి మాత్రమే పరిమితమవ్వాలి తప్ప ఒకరిని చూసి ఒకరు అభిషేకాల పేరుతో ఆడంబరాలకు చోటు ఇవ్వకుండా వేద పఠనమునకు మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ సంస్థలోని సభ్యులందరూ వేద శిక్షణను పొందునట్లుగా చూడవలెను.
- భజనలు: భజనల విషయంలో కూడా అతిశయోక్తి, ఆడంబర భజన కార్యక్రమాలు నిర్వహించకుండా, స్వామి సూచించిన విధంగా రెగ్యులర్ భజనలకే పరిమితము కావలెను. రెగ్యులర్ భజనలు కాకుండా మిగతా సహస్ర భజనలు 100 గంటల భజనలు లాంటి ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్ర అధ్యక్షుల వారికి తెలియపరచి, తదుపరి నిర్ణయం తీసుకొనవలెను.
- కొత్త భక్తులను సంస్థకు ఆహ్వానించవలెను.
- భజన మండలి మరియు సమితి సభ్యులకు భజనలను సీనియర్ సింగర్లచే నేర్పించడం మరియు వాయిద్య శిక్షణలను అందించవలెను.

- సాధన శిబిరాలు నిర్వహించవలెను.
- సనాతన సారథి చందాదారులను ప్రోత్సహించవలెను.
- లిఖితనామ జప కార్యక్రమాన్ని నిర్వహించవలెను.
- స్టడీ సర్కిల్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించవలెను.
- నగర సంకీర్తనకు ఎక్కువ మంది భక్తులు వచ్చేలా ప్రోత్సహించవలెను.
- జ్యోతిధ్యాన శిక్షణను నిర్వహించవలెను.
- బాలవికాస్ గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 తరగతులు తప్పనిసరిగా ప్రతి సమితిలో జరుగునట్లుగా చూడవలెను.
- బాలవికాస్ గురువుల శిక్షణా శిబిరములను నిర్వహించవలెను.
- బాలవికాస్ పిల్లల తల్లిదండ్రులతో పేరెంటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించవలెను.

సమితి స్థాయికి తగిన వనరుల మేరకు సేవా కార్యక్రమాలను క్రమశిక్షణతో సంస్థ ఆశయాల మేరకు నిర్వహించవలెను.

ప్రతి సమితి కన్వీనర్ తమ సమన్వయకర్తలతో ప్రతినెల సమావేశం నిర్వహించుకొని, తమ సమితిని మరింత ఉన్నతంగా మెరుగుపరచుకొనుటకై మూడు విభాగములకు సంబంధించి తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొనవలెను. ఈ విషయములో జిల్లా అధ్యక్షులు సమితి కన్వీనర్లకు తగు సూచనలు అందించి, ప్రతి జిల్లా అధ్యక్షుడు సమితి వారీగా వారి వారి యాక్షన్ ప్లాన్ రాష్ట్ర కార్యాలయానికి పంపించవలెను.

భగవంతుడు మానవాళికి ప్రసాదించిన శ్రీ సత్యసాయి సేవాసంస్థ మన స్వీయ పరివర్తన కొరకే తప్ప అన్యముకాదు కనుక మన సంస్థ ఒక '**NGO**' లేదా 'ఈవెంట్ మేనేజ్మెంట్' సంస్థలవలె ఎట్టి పరిస్థితుల్లో ఉండకుండా జాగ్రత్తపడవలెను.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు